క్లుప్తంగా

ఐసీడీఎస్ పీడీ వైఖరి మార్చుకోవాలి



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ జిల్లా ఐసీడీఎస్ పీడీ రసూల్ వైఖరి మార్చుకోవాలని లేదంటే పోరాటాలను ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు ఐసీడీఎస్ పీడీ వైఖరిపై వినతిపత్రం అందజేశారు. నూర్జహాన్ మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తున్నందున సీఐటీయూ యూనియన్‌పై కక్షతో ఉద్యోగులను యూనియన్ మారాలని, పోరాటాలు చేయకూడదని పీడీ ఒత్తిడి చేస్తున్నారన్నారు. మరో సంఘానికి వత్తాసు పలుకుతూ, కావాలని సీఐటీయూ నాయకుల కేంద్రాలను మాత్రమే తనిఖీల పేరుతో మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారు. వెంటనే పీడీ వైఖరి మార్చుకోవాలన్నారు. నాయకులు రమేష్ బాబు, దేవగంగు, స్వర్ణ, చంద్రకళ, జ్యోతి పాల్గొన్నారు.

రుణమాఫీ అందించాలి

ఖలీల్‌వాడి: ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, విత్తనాలు, పురుగుమందులు ఎరువులు, పాడి పరిశ్రమ 50 శాతం సబ్సిడీతో అందించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కార్యదర్శి దేవరాం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతాంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు సారా సురేష్, గుమ్ముల గంగాధర్, బాబన్న, నాగన్న, రాజన్న, గంగారాం, శంకరన్న, సాయిరెడ్డి, బాలయ్య, సుల్తాన్, సాయిలు, శంకర్, కిషోర్, మల్కి లింబాద్రి, రమేష్ ఉన్నారు.

స్కూల్ బస్సులను తనిఖీ చేయాలి



నిజామాబాద్‌అర్బన్: ప్రయివేటు విద్యాసంస్థల బస్సులను రవాణాశాఖ అధికారులు తనిఖీ చేసి, ఫిట్‌నెస్ లేని బస్సులను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం వారు జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వరరావుకు వినతిపత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ.. సానుకూలంగా స్పందించిన అధికారి తనిఖీలు నిర్వహించి, ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేస్తామని, పరిమితికి మించి విద్యార్థులు బస్సులో ఎక్కించి నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. గణేష్, వేణు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు సక్రమంగా చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్: తపస్ నాయకులు బుధవారం జిల్లా విద్య శాఖ అధికారి దుర్గ ప్రసాద్‌ను కలిసి బదిలీలు పదోన్నతుల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అలాగే పదోన్నతులలో రెండుసార్లు నాట్ విల్లింగ్ ఇచ్చిన వారి పేర్లను సీనియార్టీ లిస్టు నుండి తొలగించాలనికోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రినాథ్ జిల్లా బాధ్యులు చవాన్ రమేష్ గారు మోపాల్ మండల అధ్యక్షులు భూక్య శోభ గారు ఎడపల్లి అధ్యక్షులు జాదవ్ విజయ్ గారు పాల్గొన్నారు.

16న కవి సమ్మేళనం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఈనెల 16న గా సాయంత్రం 5గం.లకు శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా శ్రీశ్రీ వర్ధంతి నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ యాదిలో జిల్లాస్థాయి ద్విభాషా కవి సమ్మేళనం, శ్రీశ్రీ గాన విభావరి నిర్వహించనున్నట్లు సమన్వయకర్త సిర్ప లింగం పేర్కొన్నారు. బుధవారం నగరంలో కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి వక్తగా ఓయూ ప్రొఫెసర్ ఖాసీం, పురప్రముఖులు హాజరవుతారన్నారు. జిల్లాలోని కవులు, కళాకారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తిరుమల శ్రీనివాస్ ఆర్య, దాసు, చంద్రశేఖర్, సురేష్ బాబు, మద్దుకూరి సాయిబాబు పాల్గొన్నారు.

ఇష్టారీతిన మీటర్ రీడింగ్


- యూనిట్లు పెరగడంతో రెట్టింపు బిల్లులు
- ఇబ్బందుల్లో విద్యుత్ వినియోగదారులు
- పర్యవేక్షణ చేయని అధికారులు

నగరంలోని ఆర్యనగర్ ప్రాంతంలో ఓ వినియోగదారుడి ఇంటికి సంబంధించిన బోరుబావికి గత నెల విద్యుత్ సిబ్బంది మీటర్ రీడింగ్ తీయకుండానే సాధారణమైన రూ. 79 బిల్లు ఇచ్చారు. జూన్ నెలలో కూడా ఇదే పద్దతిలో మీటర్ రీడింగ్ ఇష్టారీతిన తీయడంతో రూ. 817 బిల్లు వచ్చింది. కేవలం బోరుబావికి ఇంత మొత్తంలో బిల్లు రావడంతో వినియోగదారు షాక్‌కు గురయ్యారు. ఇలాంటి ఘటనలు నగరంలో కోకొల్లలుగా ఉన్నాయి.

నిజామాబాద్‌నాగారం: వినియోగదారుల విద్యుత్ వాడకానికి సంబంధించి విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి నెల 30 రోజులకు బిల్లులు తీయాల్సి ఉంటుంది. కానీ కొంతమంది సిబ్బంది బిల్లులు తీయడంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో బిల్లులు అధికంగా వస్తున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయినా ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేయడం లేదని ఆరోపిస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలో మూడు ఏడీఈ కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో 9 సెక్షన్ కార్యాలయాలున్నాయి. సుమారు 1లక్ష 80వేలకు పైగా విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయి. గృహాలు, వ్యాపార వాణిజ్య సంస్థలకు సంబంధించి విద్యుత్ బిల్లులు ప్రతి నెల 30 రోజులకు ఒకసారి నిబంధనల ప్రకారం సిబ్బంది మీటర్ రీడింగ్ తీసి బిల్లులు వినియోగదారులకు ఇవ్వాలి. నగరమంతా స్పాట్ బిల్లర్స్, కిందిస్థాయి విద్యుత్ సిబ్బంది బిల్లుల రీడింగ్ తీస్తున్నారు. కానీ కొంత మంది స్పాట్‌బిల్లర్స్, విద్యుత్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో వినియోగదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. మీటర్ రీడింగ్ తీసినా బిల్లులు ఇవ్వకుండానే వెళ్లిపోతున్నారు. బిల్లులు అధికంగా రావడంతో కొంతమంది వినియోగదారులు బిల్లులు ఎక్కువ వచ్చాయంటు ఫిర్యాదులు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 200యూనిట్ల వరకు



USC No. 16163009
Name: K MOHAN SRI
Address: 1-51/47 L8 L8

Cat: 1B(2) Domestic	Ph: 1
Contracted Load	2.94 KW
Meter No. 04354434(MNL)	MF: 1
STR Code	NA
Pole No	BCA1/3

	Date	Status	Reading
Present KWH	08-05-24	09	3609
PreviousKWH	08-04-24	01	3609
KWH Units: 0			Days: 30
Average Month Units			0.0
Recorded MD			0.0 KW

Energy Charges	50.00
Fixed Charges	30.00
Customer Charges	40.00
Electricity Duty	0.00
Interest on ED	0.00
Surcharge	0.00
ACD Surcharge	0.00
FSA/FCA Charges	0.00
Adjustment	0.00
INT. ON CD:	-41.00
Loss/Gain	0.00
Bill Amount	79.00

గత నెల రీడింగ్ తీయకుండా ఇచ్చిన బిల్లు



Bill Details HIDE
Customer Name : K MOHAN SRI
Bill Date : 07-Jun-2024
₹ 817
Due Date: 21-Jun-2024
Last paid ₹79 on 18 May 2024
Pay future bills with AUTOPAY

ఈనెల 4న రీడింగ్ తీయడంతో వచ్చిన బిల్లు రూ. 817 (బిల్లు మాత్రం వినియోగదారుడికి ఇవ్వలేదు)

జీరో బిల్లు అందిస్తోంది. 200యూనిట్లు దాటితే బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రతి నెల రీడింగ్ తీయడంలో ఆలస్యం కావడంతో జీరో బిల్లు వస్తుందో రాదోనని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులు స్పందించి మీటర్ రీడింగ్ సకాలంలో చేపట్టి, బిల్లులు ఇచ్చేవిధంగా పర్యవేక్షణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు..

మీటర్ రీడింగ్ విషయంలో ఆలస్యం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వినియోగదారులకు కచ్చితంగా 30 రోజులలోపు మీటర్ రీడింగ్ తీయాల్సిందే. ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాం. జీరో బిల్లు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. – రవీందర్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ

నేటి చిత్రం..

డ్రెయినేజీని శుభ్రం చేయండి

నగరంలోని దుబ్బ శివాజీచౌక్ నుంచి గంజ్‌కు వెళ్లే దారిలో డ్రెయినేజీ చెత్తాచెదారంతో నిండిపోయింది. దీనికితోడు కల్వర్టు వద్ద బండరాళ్లు డ్రెయినేజీలో పడిపోవడంతో మురికినీరు పారకం నిలిచిపోయింది. దీంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయినేజీని శుభ్రం చేయాలని కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



చెత్తాచెదారంతో నిండిపోయిన మురికికాలువ

నీట్‌లో అవకతవకలపై దర్యాప్తు చేపట్టాలి





నీట్ అధికారుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు.. ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: నీట్ పరీక్ష ఫలితాలపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు వ్యక్తం అవడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు రఘురాం నాయక్ కోరారు. ఈమేరకు నగరంలో బుధవారం నీట్ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. రఘురాం నాయక్ మాట్లాడుతూ.. నీట్ ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు అంజలి, సభ్యులు దినేష్, చోటు, శిరీష, సుధాకర్, టోకు, నవిన్, రంజిత్, రాధాకృష్ణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బుధవారం నీట్ అధికారుల దిష్టిబొమ్మను ఏబీవీపీ నాయకులు దహనం చేశారు. ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశి మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు గందరగోళంగా మారిందన్నారు. వైద్య విద్య చరిత్రలో ఎన్నడూ లేనట్టు 67 మంది విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు రావడంపై ఎన్నో అనుమానాలకు దారి తీస్తుందన్నారు. వెంటనే కేంద్రం పరిష్కారాన్ని చూపాలన్నారు. జిల్లా కన్వీనర్ దామ సునీల్, కార్యదర్శి జగదీష్, బాలకృష్ణ, రోహన్, బస్వరాజ్, శైలేష్, వెంకట్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య





అర్సపల్లిలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్.. ధర్పల్లిలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



మల్కాపూర్ గ్రామంలో..



కోటగల్లి జీపీఎస్ పాఠశాలలో..



న్యాల్‌కల్ గ్రామంలో..

- అర్బన్, రూరల్ ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి
- పాఠశాలలు పునఃప్రారంభం
- విద్యార్థులకు దుస్తులు, బుక్స్ పంపిణీ

సాక్షినెట్‌వర్క్: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. బుధవారం పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాల్లో వారు వేర్వేరుగా పాల్గొన్నారు. నగర పరిధిలోని అర్సపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ హాజరై, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... . కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సరిపడ నిధులు తీసుకొచ్చి అర్బన్ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ బడుల్లో కనీస మౌలికసౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. మేయర్ దండు నీతూకిరణ్ తదితరులు ఉన్నారు. ధర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు–మనబడి పథకంలో భాగంగా రూ.కోటి 30లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తరగతి గదులు, డైనింగ్‌హాల్‌ను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. అనంతరం రామడుగు గ్రామంలో హనుమాన్ ఆలయ పునఃనిర్మాణానికి భూమి పూజ చేశారు. వీడీసీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అలాగే అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్‌ను స్థానిక అధికారులు, నాయకులు పంపిణీ చేశారు.



ధర్మారం(బి)లో..



నల్లవెల్లి గ్రామంలో..



దుబ్బాక గ్రామంలో..



సిరికొండ మండల కేంద్రంలో..



సాంపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విద్యార్థులకు సమస్యల స్వాగతం



ఘన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఇళ్ల నుంచి తెచ్చుకున్న నీళ్లడబ్బాలు



పాఠశాలలో ధ్వంసమైన మరుగుదొడ్ల తలుపులు

- సర్కారు స్కూళ్లలో పూర్తికాని పనులు
- అధ్వానంగా మరుగుదొడ్లు
- తాగునీరు కరువు

డిచ్‌పల్లి: నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో మండలంలోని 63 ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బడిగంటలు మోగాయి. సెలవుల తర్వాత మళ్లీ పిల్లలందరూ ఒకచోట కలుసుకోవడంతో పాఠశాలలు సందడిగా మారాయి. కానీ తొలిరోజు విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలికాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మండలంలో 43 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసి, అభివృద్ధి పనుల కోసం రూ.2కోట్ల 51లక్షల 35వేల నిధులు మంజూరు చేసింది. ఈమేరకు ఆయా బడుల్లో ఎలక్ట్రికల్, డ్రింకింగ్ వాటర్, మైనర్ రిపేర్స్, టాయిలెట్ వర్క్స్ పూర్తి చేయాల్సి ఉంటుంది. కానీ ఏ ఒక్క స్కూల్లో కూడా పనులు పూర్తి కాలేదు. మండలానికి 30వేల పాఠ్యపుస్తకాలు రాగా వాటిని ఇప్పటికే ఆయా హెచ్‌ఎంలకు అందజేశారు. 63 పాఠశాలలకు గానూ 5,399 స్కూల్ యూనిఫామ్స్ అందజేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. కాగా ఇప్పటివరకు కేవలం 1,620 మాత్రమే పూర్తయ్యాయి. మూడు పాఠశాలలకు మాత్రమే యూనిఫామ్స్ అందజేశారు.

పర్యవేక్షణ చేయని అధికారులు..

పాఠశాలల్లో పనులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు కొనసాగిస్తున్నారు. దీంతో పనులు సకాలంలో పూర్తవడం లేదు. ఘన్‌పూర్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్స్ మరమ్మతులు బుధవారం మొదలు పెట్టారు. పాఠశాలలో తాగునీరు లేక పిల్లలు ఇంటి వద్ద నుంచి బాటిళ్లలో నీళ్లను వెంట తెచ్చుకుంటున్నారు. బోరు మోటర్ పనిచేయకపోవడంతో పంచాయతీ వాళ్లు ట్యాంకర్ ద్వారా పాఠశాలకు నీళ్లు అందిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజు పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం అందజేశారు.

బోరుబావి తవ్వకం



నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం రామ్మోహన్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సహకారంతో బోరుబావి తవ్వకం చేపట్టారు. పూర్వ విద్యార్థులు ప్రమోద్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాండిల్ ప్రదర్శన



నగరంలోని దుబ్బ శివాజీ విగ్రహం వద్ద ఆర్యక్షత్రియ సంఘం ఆధ్వర్యంలో బుధవారం క్యాండిల్ ప్రదర్శన చేపట్టారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో ఇటీవల యాత్రికుల బస్సులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ప్రదర్శన చేపట్టినట్లు తెలిపారు. దిగంబర్ రావు పవర్, చోటు బాయ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సినారెకు ఘన నివాళి

ధర్పల్లి: సిరికొండలోని సత్యశోధక్ పాఠశాలలో బుధవారం జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ఆచార్య డా. సినారె (సింగిరెడ్డి నారాయణరెడ్డి) ఏడవ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా సినారె చిత్రపటానికి ప్రిన్సిపాల్ నర్సయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులున్నారు.

సంక్షిప్తం

కొనసాగుతున్న మిషన్ భగీరథ సర్వే

డిచ్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం రెండోరోజు మిషన్ భగీరథ ఇంటింటి సర్వే నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ మిషన్ భగీరథ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి వ్యక్తికి రోజుకు 100 లీటర్ల చొప్పున నీళ్లు వస్తున్నాయా లేదా అని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి



నిజామాబాద్ నాగారం: ప్రయివేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, నిబంధనలు పాటించని ఆస్పత్రుల్లో జరుగుతున్న బాగోత్తాన్ని బయటపెట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ కోరారు. ఈమేరకు బుధవారం డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్‌కు వారు వినతిపత్రం అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో ప్రయివేట్ ఆస్పత్రుల్లో తనిఖీల కోసం ఏర్పాటుచేసిన వైద్యశాఖ బృందాలు జిల్లా అంతటా జల్లెడ పట్టాయన్నారు. కానీ నగరంలో మాత్రం ఇప్పటివరకు ఏ ఒక్క ఆస్పత్రిలో తనిఖీలు చేయడం లేదన్నారు. జిల్లాలోని ప్రయివేట్ ఆస్పత్రుల్లో సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈవీఎల్ నారాయణ, కటారి రాములు, విమలమ్మ పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,500	వెండి (కిలో)	91,200
22 క్యారెట్స్	66,877		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	70	100
బీరకాయ	60	90	దోసకాయ	35	60
దొండకాయ	25	50	ఆలుగడ్డ	35	60
బిర్నీసుకాయ	90	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	35	60	బీట్‌రూట్	20	40
పాలకూర	35	60	కరివేపాకు	50	80
మెంతికూర	70	100	చామగడ్డ	50	80
కొత్తిమీర	120	150	గోరుచిక్కుడు	80	100
పుదీనా	80	100	చిక్కుడుకాయ	60	120
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.50, 01.45, 4.40,7.35,10.30
స్క్రీన్-2	రక్షణ(తెలుగు)-10.25 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)-1.30 7.30 - సత్యభామ(తెలుగు)-4.30 భజేవాయువేగం(తెలుగు)- 10.30
స్క్రీన్-3	లవ్‌మౌళి(తెలుగు)-10.40 బాడ్‌బాయ్స్(తెలుగు)-1.45,7.45 వెపన్(తెలుగు)-4.40 సత్యభామ(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మనమే(తెలుగు)-10.20, 10.20 ముంజ్య(హిందీ)-1.35 గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి(తెలుగు) -4.20 సత్యభామ(తెలుగు)-7.25
స్క్రీన్-2	బాడ్ బాయ్స్(తెలుగు)-10.30,4.30 మనమే(తెలుగు)- 1.15,7.15 బాడ్ బాయ్స్(ఇంగ్లీష్)- 10.30
స్క్రీన్-3	సత్యభామ(తెలుగు)-11.25 , 10.40 భజే వాయువేగం (తెలుగు)-2.20 వెపన్(తెలుగు)- 5.15 ముంజ్య(హిందీ)- 7.55
స్క్రీన్-4	గోల్డ్ నెం.1(తెలుగు)-10.30 లవ్‌మౌళి(తెలుగు)-1.20 గంగం గణేశా(తెలుగు)-4.25 రక్షణ(తెలుగు)-7.30 గ్యాంగ్ ఆఫ్ గోదావరి(తెలుగు)- 10.30
దేవి	గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి (తెలుగు)
నటరాజ్	రక్షణ(తెలుగు)-11.00 6.00 వెపన్(తెలుగు)-2.00 9.00
విజయ్	మనమే (తెలుగు)